జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం సెప్టెంబర్ 7 2025 www.prajajyothinews.com పేజీలు :10

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు

- మద్యం మత్తులో ఘోర రోడ్డు ప్రమాదం



## నా రాజకీయ జీవితం ...
# తెరిచిన పుస్తకం లాంటిది

- కేసీఆర్ నాయకత్వంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి
- మాజీ మంత్రి హరీష్ రావు లండన్ నుండి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు.లండన్ నుండి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తన రాజకీయ జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకం లాంటిది అన్నారు. గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ పైన తనపైన ఇతర పార్టీలు, కొందరు చేస్తున్న ఆరోపణలు వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నానన్నారు. కెసిఆర్ నాయకత్వంలో గత రెండున్నర దశాబ్దాలుగా ఒక




## సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న
# మహేశ్వరం శ్రీ చైతన్య స్కూల్

- నిబంధనలు పాటించని శ్రీ చైతన్య యాజమాన్యం
- సెలవుల్లో తరగతుల నిర్వహణపై ఆందోళన చేసిన ఏబీవీపీ
- నిత్యం ఏదో ఒక వివాదంతో తెరపైకి వస్తున్నా శ్రీ చైతన్య స్కూల్
- ఇంత జరుగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు


వివరాలు 4 లో..



## చేవెళ్లలో అడిషనల్ జూనియర్
# సివిల్ కోర్టు ప్రారంభం

చేవెళ్ల సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి):కేసుల సత్వర పరిష్కారానికి అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావిలి తెలిపారు. శనివారం చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావిలి, రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్, చేవెళ్ల జిల్లా అదనపు న్యాయమూర్తి ప్రదీప్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య, సివిల్ జడ్జి వినోద్ కుమార్ ఉపాధ్యాయ స్థానిక ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి

వివరాలు7లో..





- అత్యంత వైభవంగా ప్రారంభమైన బాలాపూర్ గణేశా శోభాయాత్ర
- బాలాపూర్ గణేష్ డిని లక్షల సంఖ్యలో దర్శించుకున్న భక్తులు
- బాలాపూర్ గణేశుడిని దర్శించుకున్న అతిరథ మహారధులు
- ట్యాంక్ బండ్ 12 వ క్రేన్ వద్ద బాలాపూర్ గణేష్ విగ్రహం నిమజ్జనం

వివరాలు 8లో..

## బాలాపూర్ గణేశా
# బై బై బై

# గణనాథుడి లడ్డూను కైవసం చేసుకున్న లక్ష్మీ ప్రభాకర్ రెడ్డి

**చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణనాథుడి లడ్డూ వేలం**

**రూ.1,07,777లకు గణనాథుడి లడ్డూ కైవసం**

**గణనాథుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి**



**యాచారం, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** భారీ ధరకు గణనాథుడి లడ్డూను కైవసం చేసుకున్నారు. మండల పరిధిలోని నజ్దిక్ సింగారంలో గణనాథుడి లడ్డూకి భారీ ధర పలికింది. గణేష్ నవరాత్రోత్సవాల్లో భాగంగా గ్రామంలో చైతన్య యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గణనాథుడి మండపం వద్ద ప్రతిష్టించిన గణనాథుడి మహా ప్రసాదం (లడ్డూ)ను శనివారం యూత్ నిర్వాహకులు వేలం వేశారు. ఎలాగైనా గణనాథుడి లడ్డూను కైవసం చేసుకుని గణనాథుడి ఆశీస్సులు పొందాలని వేలంలో అనేకమంది పాల్గొనగా వన్నవాడ లక్ష్మీ ప్రభాకర్ రెడ్డి దంపతులురూ.1,07,777లకు గణనాథుడి లడ్డును దక్కించుకున్నారు. లడ్డూను దక్కించుకోవడం సంతోషంగా ఉందన్నారు. నిర్వాహకులు లడ్డు గ్రహీతను ఘనంగా సన్మానించారు. గణనాథుడి కృపతో ప్రజలంతా క్షేమంగా ఉండాలని కోరారు. మహా ప్రసాదాన్ని గ్రామస్తులకు వితరణ చేశారు. గణనాథుడి శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరగగా గణపతి బొప్పా మోరియా, వెళ్లి రావయ్యా, మళ్ళీ రావయ్యా అంటూ భజనలతోను, కీర్తనలతోనూ గణనాథుడిని గంగమ్మ ఒడికి చేర్చారు. కార్యక్రమంలో చైతన్య యూత్ క్లబ్ సభ్యులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వేలం పాటలో లడ్డు దక్కించుకున్న ఐ ఎన్ టి యు సి నాయకుడు.



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**మూసాపేట అంబేద్కర్ నగర్ గణేష్ మండపంలో లడ్డును వేలం పాటలో దక్కించుకున్న కర్క నాగరాజు. మూసాపేట్ అంబేద్కర్ నగర్ లో శనివారం జరిగిన లడ్డు వేలం పాటలోని లడ్డును కూకట్పల్లి నియోజకవర్గం ఐ యన్ టి యు సి అధ్యక్షులు కర్క నాగరాజు పాటలో పాల్గొని వినాయకుడి లడ్డును11వేల118 రూపాయలకు సొంతం చేసుకు న్నారు.అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య,కర్క డాకయ్య,రమేష్,ప్రవీణ్ కుమార్,తేజశ్రీ,మహేష్,రమేష్ పాటిల్,భరత్,శివ,జితేందర్,లోహిత్ రాజ్,కార్తీక్ రాజ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ సంఘాల ఐక్యవేదిక సమావేశం నిర్వహిస్తున్న ఆర్ కృష్ణయ్య



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):**బీసీ కులాల బీసీసంఘాల ఐక్యవేదిక సమావేశం ముఖ్యఅతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాల నాయకులకు పిలుపు2025 సెప్టెంబర్ 07 లో తేదీనలిఆదివారం నీరుషా బ్యాంకెట్ హాల్ లో రత్నాదీప్ సూపర్ మార్కెట్ పైన ఐదవా అంతస్తులో ఉదయం10. 00 గంటలకు సమావేశం నిర్వహించబడునులివేదిక : నీరుషా బ్యాంకెట్ హాల్లి సాంటమారియా స్కూల్ పక్కన, నియర్ శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ బీసీ నాయకులు అందరూ ఆహ్వానితులేబీసి ఐక్యవేదిక అధ్యక్షులుబీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ అన్ని బీసీ కులాలకు పిలుపునిచ్చారు.

# నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం లాంటిది

**- కేసీఆర్ నాయకత్వంలో తిరిగి బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తేవడానికి కృషి**

**-మాజీ మంత్రి హరీష్ రావు**

**- లండన్ నుండి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావు- కేసీఆర్**






**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం లాంటిదని మాజీమంత్రి హరీష్ రావు అన్నారు.లండన్ నుండి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్న మాజీ మంత్రి హరీష్ రావు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తన రాజకీయ జీవితం తెలంగాణ ప్రజల ముందు తెరిచిన పుస్తకం లాంటిది అన్నారు. గత కొంతకాలంగా బిఆర్ఎస్ పార్టీ పైన తనపైన ఇతర పార్టీలు, కొందరు చేస్తున్న ఆరోపణలు వ్యాఖ్యలను వారి విజ్ఞతకే వదిలి వేస్తున్నానన్నారు. కెసిఆర్ నాయకత్వంలో గత రెండున్నర దశాబ్దాలుగా ఒక క్రమశిక్షణ గల కార్యకర్తగా రాష్ట్ర సాధనలో రాష్ట్ర అభివృద్ధిలో నేను చూపిన నిబద్ధత ఆ పాత్ర అందరికీ తెలుసు అన్నారు. ఈరోజు రాష్ట్రంలో ఒకవైపు ఎరువులు దొరకక రైతులు ఎంతో ఘోష పడుతున్నారన్నారు.వరద ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. కెసిఆర్ దశాబ్ద కాలం ఎంతో కష్టపడి నిర్మించిన వ్యవస్థను ఒక్కొక్క వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా ఈనాడు తెలంగాణ ద్రోహుల చేతుల్లో నుంచి ఈ రాష్ట్రాన్ని కాపాడుకునే విషయంలో మా దృష్టంతా ఉంటుందన్నారు. మేమంతా రాష్ట్ర సాధనలో పోరాటం చేసిన వాళ్ళు రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో బాధ్యత కలిగిన వాళ్ళమన్నారు. మా సమయాన్ని అంత రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి విచిస్తామన్నారు. కెసిఆర్ నాయకత్వంలో తిరిగి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకొని ప్రజలు పడుతున్న కష్టాలను తొలగించడానికి అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు.

# శంషాబాద్ వెల్లంకి నగర్ కాలనీలో 4 లక్షలు పలికిన గణేష్ లడ్డు

**- శంషాబాద్ మున్సిపాలిటీ వెల్లకి నగర్ లో ఘనంగా గణేష్ నిమజ్జనం**

**- వినాయకుని లడ్డు వేలంపాటలో 4 లక్షలకు దక్కించుకున్న మాజీ జెడ్పిటిసి నీరటీ తన్వీరాజ్ దంపతులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వెల్లంకినగర్ కాలనీలో హిందు వికాస్ గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో గణేష్ శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎలాంటి అవచనీయ ఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది, గణేష్ నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి ఆవచనీయ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు ఎప్పటికప్పుడు మండప నిర్వాహకులు పాటించారు.వెల్లంకినగర్ కాలనీలో హిందు వికాస్ గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ గణనాధుని పూజలు అందుకున్న లడ్డు వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో నర్కుడకు చెందిన శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటీ తన్వీరాజ్ దంపతులు 4 లక్షలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూప్రతి సంవత్సరం గణనాధుని లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం జరుగుతుందన్నారు. లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం వల్ల వ్యాపారం పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నామని, ఆ గణనాధుని ఆశీర్వాదంతోనే మా కుటుంబ సభ్యులందరము సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్ మండలం మదన్ పల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జనం

**- వినాయకుని లడ్డు వేలంపాటలో 1.80 లక్షలకు దక్కించుకున్న ఆంజనేయులు గౌడ్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో గణేష్ శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఎలాంటి అవచనీయ ఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది, గణేష్ నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి ఆవచనీయ ఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు ఎప్పటికప్పుడు మండప నిర్వాహకులు పాటించారు.మదనపల్లిలోని గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డు వేలం పాట పోటాపోటీగా సాగింది ఈ వేలం పాటలో మదనపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు గౌడ్ 1,80,000 వేలంపాటలో గణనాథుని లడ్డును కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూప్రతి సంవత్సరం గణనాథుని లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం జరుగుతుందన్నారు. లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం వల్ల వ్యాపారం పరంగా వ్యవసాయం పరంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నామని, ఆ గణనాథుని ఆశీర్వాదంతోనే మా కుటుంబ సభ్యులందరము సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి గ్రామ పెద్దలు, మహిళలు,యువకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అత్తాపూర్ లో 12.51 లక్షలు పలికిన గణేష్ లడ్డు

## వేలంపాటలో 12.51 లక్షలకు కైవసం చేసుకున్న గుమ్మడి భూపాల్ రెడ్డి బ్రదర్స్

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ లోని అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న "న్యూ స్టార్స్ భక్త సమాజ్" గణేశ్ లడ్డు ప్రసాదం. లడ్డూని గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. వేలం పాటలో గత రికార్డ్ ని బీట్ చేస్తూ రూ.12 లక్షల 51 వేల రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి దక్కించుకున్నారు. గత ఏడాది కంటే.. ఈసారి రూ.1 లక్ష 35000 రూపాయలు అదనంగా వేలంలో లడ్డూ ధర పలికింది. అత్తాపూర్ లో లడ్డూ వేలంలో ఇదే రికార్డ్.





అత్తాపూర్ లడ్డూ ప్రసాదం వేలం హెూరాహెూరీగా సాగింది. అత్తాపూర్ గణేశుడితో పాటు పది రోజులు భక్తులతో పూజలను అందుకున్న లడ్డూ రికార్డ్ ధర పలికింది. అత్తాపూర్ అత్యంత మహిమానిత్వ పురాతన పోచమ్మ ఆలయం వద్ద ఉన్న న్యూ స్టార్స్ భక్త సమాజ్ కమిటీ గణేష్ సభ్యులు, నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిపారు. లడ్డూ ప్రసాదం దక్కించుకునేందుకు చివరి వరకు పోటీ పడ్డారు. నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో లడ్డూ చివరకు రూ.12 లక్షల 51 వేల రూపాయలకు గుమ్మడి బ్రదర్స్ భూపాల్ రెడ్డి అత్తాపూర్ లడ్డూ స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు.. దాదాపు 50 మంది సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపాలిటీ పంచవటి కాలనీలో 9.15 లక్షలు పలికిన పెద్ద గణేష్ లడ్డు

- చిల్డ్రన్స్ లడ్డు 5.25 లక్షలు
- మహిళలు ఏర్పాటు చేసిన లడ్డు 3,10 లక్షలు
- గణనాథుని పట్టు వస్త్రాలు 2.25 లక్షలు







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీలో కాలనీవాసులు ఏర్పాటుచేసిన గణనాథుని లడ్డూ వేలం పాటలు మొదటి పెద్ద లడ్డు 9 లక్షల 15 వేలకు భాస్కరరావు కైవసం చేసుకున్నారు.మహిళలు ఏర్పాటు చేసిన లట్టును 3 లక్షల 10 వేలకు స్వప్న వెంకటరమణ స్వాధీనం చేసుకోగా, చిల్డ్రన్స్ ఏర్పాటుచేసిన లడ్డూను 5 లక్షల 25 వేల రూపాయలకు అరుంధతి హర్ష వేలం పాటలో కైవసం చేసుకున్నారు. గణనాథుని శేష వస్త్రాలు వేలంపాట నిర్వహించగా ఈ వేలంపాటలో 2 లక్షల 25 వేలకు శ్రీనివాసరావు కైవసం చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాలు ఓటరు జాబితాల ప్రదర్శన

## ఈ నెల 8 వరకు అభ్యంతరాల స్వీకరణ
## తుది జాబితాల ప్రదర్శన ఈ నెల 10న
## నిర్ణీత వ్యవధిలో దరఖాస్తులు సమర్పించాలి
## ఎంపీడీవో రాధారాణి

**యాచారం, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** ఎంపీటీసీ, జడ్పిటిసి 2025 ఎన్నికల నేపథ్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయంలోనూ అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాల నోటీసు బోర్డుల్లో పోలింగ్ కేంద్రాల, ముసాయిదా ఓటర్ల జాబితాలను ప్రదర్శనకు ఉంచినట్లు ఎంపీడీవో రాధా రాణి చెప్పారు. నోటీసు బోర్డులో ఉంచిన జాబితాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న మార్పుల కోసం మండల పరిషత్ కార్యాలయంలో గాని గ్రామపంచాయతీ కార్యదర్శులకు గాని ఈనెల 8 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. నిర్ణీత వ్యవధిలోనే దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని వ్యవధి దాటాక ఎలాంటి అభ్యంతరాల కోసం దరఖాస్తులు స్వీకరించబడవన్నారు. ఈ నెల 10న తుది జాబితాలను నోటిసు బోర్డుల్లో ఉంచనున్నట్లు చెప్పారు. తుది జాబితా అనంతరం ఎటువంటి మార్పులు జరగవని చెప్పారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సూపరింటెండ్ శైలజ, ఆయా గ్రామ పంచాయతీల కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# నేతాజీనగర్ గల్లిక గణేష్ ఉత్సవ కమిటీ గణనాథుడి లడ్డు రూ 210000

### - రెండవ లడ్డు ఒక్క లక్ష ఎనిమిది వేలు సీనియర్ రిపోర్టర్ దయాసాగర్ కైవసం చేసుకున్నారు



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లో గల్లిక గణేష్ ఉత్సవ కమిటీ నేతాజీ నగర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వినాయక నవరాత్రి పూజలు నిర్వహి ంచి చివరి రోజు లడ్డు వేలంపాట వేశారు.ఇందులో భాగంగా నిన్న రాత్రి జరిగిన లడ్డు వేలంపాటలో గణేశుని లడ్డూ బారి దార పలికింధి.మొదటి లడ్డు గుంటి యాదగిరి సాగర్ 210000 దక్కించుకోగా రెండవ లడ్డు దయాకర్ సాగర్ 108000 కి కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించి లడ్డును వారికి అందచేసి అభినందనలు తెలిపారు.అనంతరం వినాయక అనుగ్రహం వారి కుటుంబ సభ్యులకి ఎల్లవేళలా వుండలని ఆ దేవునికి పూజలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ కాలనీవాసులు కుటుంబ సభ్యులు,భక్తులు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేసినందుకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు.

### - మద్యం మత్తులో ఘోర రోడ్డు ప్రమాదం.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)**బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని డైరీఫాం రహదారిలో శనివారం తెల్లవారు జామున ఒంటిగంటకు ఘోర రోడ్డు ప్రమాదంలో రెండు కార్లు నుజ్జు నుజ్జు అయ్యాయి.డైరీ ఫార్మ్ వద్ద అత్యంత వేగంగా ఎదురు ఎదురుగా 2కార్లు డీకొన్నాయి.ఎపి 28డిక్యు1771 నంబర్ వోక్సో వ్యాగన్ కారును టిఎస్10ఈఎన్ 2306అనే నంబరు గల మారుతి బ్రీజా కార్ అతివేగంగా ఢీకొట్టింది.ఈ 2కార్లలో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలైనట్లు సంఘటన స్థలంలో ఉన్న స్థానికులు తెలిపారు.స్థానికులు క్షతగాత్రులను ఆంబులెన్స్ లో ఆసుపత్రికి ̆రలించారు.కారులో మద్యం సీసాలు ఉన్నట్లు స్థానికులు గుర్తించారు.అయితే ఈ రోడ్డు ప్రమాదంలో బ్రీజాకార్ లో ఉన్న వ్యక్తులు ఫుల్లుగా మద్యం సేవించి కారు నడిపినట్లు స్థానికు లు పోలీసులకు తెలిపారు.సికింద్రాబాద్ పికెట్ విజయనగర్ కాలనీకి చెందిన బాదితుడు బింగి అఖిల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బోయినపల్లి సిఐ తిరుపతి రాజు తెలిపారు.

# లడ్డు కైవసం చేసుకున్న అమల గోపాల్ ముదిరాజ్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** చంపాపేట్ డివిజన్లోని మాధవ నగర్ కాలనీ రోడ్ నెంబర్. 7 లో శ్రీరామ్ సేన గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు మనోహర్ కార్తీక్ ముదిరాజ్ వినాయకుని మండపం లో పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం లడ్డు వేలం పాటు లో సాయి కృష్ణ 68 వేల రూపాయలకి పెద్ద లడ్డుని కైవసం చేసుకున్నారు రెండవ లడ్డు చంపాపేట్ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అమల గోపాల్ ముదిరాజ్ 27 వేల రూపాయలకు లడ్డు కైవసం చేసుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో బి ఏ ప్రకాష్ రెడ్డి శ్రీనివాసరావు సాంబమూర్తి యాదవ రెడ్డి రంజిత్ గుప్తా శ్యామ్ దీపక్ ముదిరాజ్ హరీష్ ముఖేష్ భావేష్ కుమార్ మరియు మహిళా సోదరిమణులు బి అనిత రెడ్డి రాణి శృతి అమ్మ సిరిసినగండ్ల యాదమ్మ పద్మమ్మ కిష్టమ్మ సరిత అనూష సుస్మిత మమత నిర్మల వాణి ముదిరాజ్ ఈషా ముదిరాజ్ అక్షయ ముదిరాజ్ అమలా ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# కాలనీవాసుల సౌకర్యార్థం బాక్స్ నాలా ప్రారంభం



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి119వ డివిజన్ లోని శ్రీ సాయి పద్మజ అవెన్యూ,అఖిల,నేహా,మేఘాదీప్ ,మాన్వి,దివ్య, వెంకటేశ్వర,పొద్దుటూరి అపార్ట్మెంట్స్ మెయిన్ రోడ్ లో వర్షం నీటితో ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శనివారం బాక్స్ నాలా ప్రారంభించార ు.కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో,ఓల్డ్ బోయినపల్లి కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాలనీవాసులతో కలిసివర్షం నీరు నిలువ కుండా బాక్స్ నాలా పనులకు 28లక్షల ప్రభుత్వ నిధులతో శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం డిఈ నిఖిల్ రెడ్డి,వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీకాంత్,కాలనీవాసులు సుధీర్,సోమేష్,మధు గౌడ్,శంకర్ రెడ్డి,సుధీర్ రెడ్డి,వెంకటరమణారెడ్డి,సుధాకర్ వివేక్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ ముదిరాజ్,శ్రీనివాస్ గుప్తా,తులసీదాస్ ,విక్రమ్,వంశీ,పలువురు కాలనీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శివసేన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జనం

### 90 వేలకు లడ్డును కైవసం చేసుకున్న గడ్డం అరవింద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :**గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్- 2 లో రోడ్ నెంబర్ 18 లో శివసేనయూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొమ్మిది రోజుల గణేష్ నవరాత్రి వేడుకల్లో విశేష పూజలు అందుకున్న శివసేన యూత్ అసోసియేషన్ వినాయకుని లడ్డు వేలం పాటలో గడ్డం అరవింద్ రూ.90 వేలకు పాటలో కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ ఈ సంవత్సరం లడ్డును కైవసం చేసుకోవడం ఆనందం గా ఉందన్నారు. ప్రతి సంవత్సరం యూత్ అసోసియేషన్ సభ్యులు గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. గణనాధుని యొక్క ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని తెలిపారు. గణేష్ నిమర్జనానికి సహకరించిన యూత్ సభ్యులందరికీ మరియు మహిళలకు,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభవంగా కొనసాగింది. గణేష్ నిమజ్జనం వేడుకల్లో మహిళలు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొని మంగళ హారతులతో అట పాటలతో చిన్నారుల నృత్యాలతో బ్యాండ్ మేళాల తో ఊరేగింపు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బ్రిజేష్ కుమా ర్ మిశ్రా, వెంకటేష్, మహి పటేల్, విశ్వ, సాత్విక్, సతీష్ ,శ్రీశాంత్, శశి, తరుణ్, నిర్వాన్, శేషు,వరుణ్,శివసేన యూత్ అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మహాగణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

### - ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి

**బాలానగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** విఘ్నేశ్వరుడి చల్లని చూపు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఈ బ్లాకు ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని (ఎన్.టీ.అర్ నగర్) మహా బలి టీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, డివిజన్ ఓబీసీ చైర్మన్ నరేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు మాదారిశ్రీనివాస్, మణికంఠ, ఉదయ్ కుమార్, శ్రీకాంత్, వినోద్, హరి కృష్ణ, కార్తిక్, కన్నయ్య, భారత్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల ను పూజిద్దాం:పర్యావరణం ను పరిరక్షిద్దాం

### -శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు
### - పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలోని సి.బి.ఆర్ ఎస్టేట్, కె ఎస్ ఆర్ ఎనక్లేవ్, ఫ్రెండ్స్ కాలనీ,విద్యా నగర్, భవాని పురం, శంకర్ నగర్ కాలనీలలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి తో సందర్శించి,గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొని, అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు వడ్డించిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జీవితంలో ఎదురయ్యే విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు.అని అందుకే ఆయన్ను విఘ్నేశ్వరుడు అంటారు అని ఎంతోమంది దేవుళ్లు ఉన్నప్పటికీ మొదట పూజలు అందుకునేది ఆయనే కాబట్టి ఆదిదేవుడుగా కొలుస్తారు అని ఏనుగు తల, మనిషి శరీరం కలిగి ఉండి ఒకే దంతం కలిగి ఉండటంచేత ఏకదంతుడుగా కీర్తించబడుతున్నాడు అని దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నాడు అని సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే ఆ బొజ్జ గణపయ్య పండుగ వినాయక చవితిని అందరూ ఘనంగా జరుపుకుంటారు.అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియజేసారు.పండుగ ను చక్కటి వాతావరణం లోకుటంబ సభ్యుల మధ్య ఆనందాయకంగా ,సంతోషకరంగా జరుపుకోవాలని పిలుపునివ్వడం జరిగినది .అదేవిదంగా వినాయక చవితి పండుగ ను ఘనంగా నిర్వహించుకోవడానికి అన్ని రకాల వసతులు కలిపించాలని ,పకడ్బందీ ఏర్పాట్లు చేయాలనీ అధికారులను ఆదేశించడం జరిగినది .ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చక్కటి వాతావరణం లో జరుపుకునేందుకు వీలుగా అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను పూజించి మన యొక్క పర్యావరణాన్ని కాపాడుకుందాం మరియు చెరువులను కలుషితం చేయకుండా వీలైనంత వరుకు మట్టి వినాయకులను మన యొక్క స్వగృహం ప్రాంగణంలో నే నిమర్జనం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని , అదేవిధంగా పర్యావరణ హితం మట్టి గణపతులను పూజించాలని ఈ విషయంలో మహిళలు ముందుండాలని, ప్రతి ఒక్కరికి అవగహన కలిపించాలని, మట్టి వినాయకులను పూజించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత సమాజ హితం పర్యవరణ పరిరక్షణలో భాగంగా పర్యావరణ హితం ప్రతి ఓక్కరు మట్టి వినాయకులను పూజించాలని సూచించారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన వినాయక విగ్రహాల ద్వారా చెరువులు కలుషితం అవుతాయి అని ,పర్యావరణ సమతుల్య త దెబ్బ తింటుంది అని కావున భావితరాలను దృష్టిలో పెట్టుకొని మట్టి వినాయక విగ్రహాలను ప్రతి ఒక్కరు తప్పకుండా పూజించి పర్యావరణంను పరిరక్షించాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు.ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్యకర్తలు ,భక్తులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న
# మహేశ్వరం శ్రీ చైతన్య స్కూల్

### - నిబంధనలు పాటించని శ్రీ చైతన్య యాజమాన్యం
### - సెలవుల్లో తరగతుల నిర్వహణపై ఆందోళన చేసిన ఏబీవీపీ
### - నిత్యం ఏదో ఒక వివాదంతో తెరపైకి వస్తున్నా శ్రీ చైతన్య స్కూల్
### - ఇంత జరుగుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులు








**మహేశ్వరం సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి ) :**మహేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ నిత్యం ఏదో ఒక వివాదంలో చిక్కుకుంటుంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న వైనంపై ఏబీవీపీ నాయకులు ఆందోళన చేశారు. మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల ఆవరణలో ఏబీపీ నాయకులు సెలవు రోజుల్లో పాఠశాలను ఎందుకు నిర్వహిస్తున్నారని నిలదీశారు. గత వారంలోనే ఓ విద్యార్థి సెప్టిక్ ట్యాంక్ లో పడ్డ సమస్యను సైతం తీర్చకపోవడంతో ఏబీవీపీ నాయకులు యాజమాన్యంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రాణాలతో శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వారు ఆరోపించారు.శ్రీ చైతన్య పాఠశాలకు పర్మిషన్ లే లేకపోవడంతో పాటు పాఠశాలలో ఫైర్ సేఫ్టీ సౌకర్యం లేదని వారు ఆరోపించారు .ఏబీవీపీ నాయకులకు యాజమాన్యానికి మధ్య తోపులాట చేసుకోవడంతో స్వల్పంగా ఫర్నిచర్ ధ్వంసం అయింది. సమాచారం అందుకున్న ఎస్ ప్రసాద్ సంఘటన స్థలానికి చేరుకొని ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.”ఆశ్చర్యం ఏంటో నిత్యం ఏదో ఒక వివాదంతో మహేశ్వరం మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల వివాదాలతో తెరపైకి వస్తుందని అయి నా విద్యాశాఖ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి జరుగుతున్న విద్యాశాఖ శ్రీ చైతన్య స్కూల్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు.వెంటనే శ్రీ చైతన్య స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# పెద్ద చెరువులో వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా అన్నదాన కార్యక్రమం

## - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ పెద్ద చెరువులో గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న నిమజ్జన మహోత్సవ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు, కాలనీవాసులు విచ్చేశారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి సీఐ జలంధర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వినాయక నిమజ్జన మహోత్సవం అనేది ఏకత్వానికి ప్రతీక,సామూహిక శక్తి,ఐక్యతకు ప్రతీక. ప్రతి సంవత్సరం వేలాదిగా భక్తులు విచ్చేసే ఈ మహోత్సవం ప్రాంతీయ ప్రజల అంకితభావం, విశ్వాసానికి నిదర్శనం. ఆనందంగా పాల్గొనడం ప్రాంతీయ ప్రజల విశ్వాసానికి ఉదాహరణ. భక్తులందరికీ అన్నప్రసాదం వడ్డించడం ద్వారా అందరితో కలసి పండుగ స్ఫూర్తిని పంచుకోవడం ఎంతో ఆనందదాయకం. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించే ప్రయత్నం చేస్తాం అని పేర్కొన్నారు. పెద్ద చెరువులో ప్రతి సంవత్సరం జరిగే వినాయక నిమజ్జన మహోత్సవం. గత 4 సంవత్సరాలుగా ఇది నిరంతరంగా జరుగుతున్న ఒక పెద్ద సామూహిక కార్యక్రమం అని అన్నారు. పెద్ద చెరువు ప్రాంగణంలో నిమర్జనం మహోత్సవం సందర్భంగా ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలతో పాటు ఈరోజు భక్తి గీతాలతో, డీజే పాటలను వచ్చే భక్తులను ఆలాగపరిచేందుకు ఏర్పాటు చేశామని కావున చుట్టుపక్కల ఉన్న కాలనీవాసులు వివిధ మండపాలు ఏర్పాటు చేసిన భక్తులందరూ పెద్ద చెరువు ప్రాంగణంలో నిమర్జనాన్ని చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో పెద్ద చెరువు వాకర్స్ అసోసియేషన్ సభ్యులు రామేశ్వర్, శేఖర్,కాశప్ప,యూత్ శేఖర్,సంతోష్ కుమార్,రాజేశ్వర్ రెడ్డి,కవిత రెడ్డి,శ్రీధర్ గౌడ్,సాయిరాం గౌడ్,జయతేజ మరియు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు వేలాది భక్తులు తదితరులు పాల్గొన్నారు

# గంగమ్మ ఓడిన చేరిన గణనాథులు

**- అంగరంగ వైభవంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు**
**-యెన్కెపల్లి గ్రామపంచాయతీ లడ్డు 6 లక్షల 50 వేలకు ముదిగొండ ప్రభాకర్ యాదవ్ కైవసం చేసుకున్నారు**
**-జీవన్ గూడ గణపతి లడ్డు వడ్డే గణేష్ ,సురేష్ 4 లక్షల పదివేలు దక్కించుకున్నారు**
**- కన్నుల పండుగగా ఏకదంతుడి శోభయాత్ర**
**- ప్రశాంతంగా ముగిసిన గణపతి నవరాత్రులు**







**మొయినాబాద్ :సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి )** గణేశుడు శోభాయాత్ర అంగరంగ వైభవంగా జరిగింది, ఎలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జనం పోలీసుల సహకారంతో ప్రశాంతంగా ముగిసింది,యెన్కెపల్లి గ్రామ పంచాయతీ వినాయకుని లడ్డు ముదిగొండ సుశీల మాతృ మూర్తి ఆశీర్వాదంతో ప్రభాకర్ యాదవ్ 6 లక్షల 50 వేలకు కైవాసం చేసుకున్నాడు, జీవన్ గూడ గ్రామ వినాయకుని లడ్డూ వడ్డే గణేష్ ,సురేష్ 4 లక్షల 10 వేలకు సొంతం చేసుకున్నారు, గణేశుడి నవరాత్రులు ప్రారంభమైన నాటి నుండి మొయినాబాద్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఇలాంటి అవచనీయ సంఘటనలు జరగకుండా పలు జాగ్రత్తలతో పాటు సూచనలు కూడా ఎప్పటికప్పుడు గణేష్ మండపాల నిర్వాహకులకు మొయినాబాద్ పోలీస్ వారు సూచనలు అందించారు, ప్రత్యేకంగా మొయినాబాద్ సీ ఐ పవన్ కుమార్ రెడ్డి గ్రామస్తులు ధన్యవాదములు తెలిపారు,ప్రతి సంవత్సరం భద్రపద మాసంలో ప్రారంభమయ్యే గణేష్ ఉత్సవాలను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో అంగరంగ వైభవంగా 40 గణేష్ మండపాలు తయారు చేసుకుని, భక్తిశ్రద్ధలతో 11 రోజులు పూజలు చేశారు, అనంతరం ఒకేరోజు 40 వినాయకులని బండి వెనుక బండి కట్టి అనే విధంగా ఒకదాని వెనకాల ఒకటి ఒకే రోజు నిమర్జనం చేయటం, చరిత్రాత్మకం, చేవెళ్ల నియోజకవర్గంలోని ఏ ఒక్క ఊర్లో కూడా ఒకే రోజు నిమర్జనం చేయటం లేదు, అది ఒక్క యెన్కెపల్లి గ్రామంతో సాధ్యమని గ్రామస్తులు నిరూపిస్తారు, ఎలాంటి గొడవలు కాకుండా అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలు జరుపుతారు,ఈ కార్యక్రమంలో యెన్కెపల్లి గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

## వినాయక ఉత్సవాల సందర్భంగా వివిధ కాలనీలను సందర్శించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కార్పెంటర్స్ అసోసియేషన్ సచివాలయ నగర్ గాయత్రి భవన్ విహోగాయత్రి నగర్ బ్యాంక్ కాలనీ ఏపీ ఆర్ క్రిస్టల్ విల్లాస్ మారుతి నగర్ లో నెలకొల్పిన మహా గణనాధుని విగ్రహాలను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ గణనాథుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది అనంతరం వినాయక మండపాల వద్ద నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైదేహి నగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, హరిహరపురం కాలనీ శంకరయ్య గౌడ్, బృందావనం కాలనీ అధ్యక్షులు శశికాంత్, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్ మరియు పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి మరియు తదితరులు ఉన్నారు.

## సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు నూతన కమిటీ ఎన్నిక



**చేవెళ్ల సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి):**తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ సమావేశం నిర్వహించి నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎన్ రాజు అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ టీచర్లకు రోజురోజుకు పని భారం విపరీతంగా పెరిగిందని పని భారం వల్ల అంగన్వాడీ టీచర్లు అనారోగ్యాల పాలవుతున్నారని అయినా ప్రభుత్వం వారికి పని భారాన్ని తగ్గించడం లేదని అన్నారు. ముఖ్యంగా మినీ అంగన్వాడి టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు రద్దు చేయాలని, ఫేస్ క్యాప్చర్ తొలగించాలని, పోషన్ ట్రాకర్ లేదా ఎన్ హెచ్ టి ఎస్ యాప్ లలో ఏదైనా ఒకటి కొనసాగించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి సెంటర్లకు సరఫరా చేసే ఆహార సామాగ్రి నాణ్యమైనది సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీ టీచర్లకు పని భారం తగ్గే విధంగా ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 20,30 సంవత్సరాల నుంచి ఐసిడిఎస్ లో పనిచేస్తున్న అంగన్వాడి టీచర్ల శ్రమను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ను బలోపేతం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

### అంగన్వాడీ యూనియన్ చేవెళ్ల ప్రాజెక్టు నూతన కమిటీ

అంగన్వాడీ యూనియన్ చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా తుప్పరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల స్వప్న, కోశాధికారిగా మున్నూరు ఉమారాణి ఉపాధ్యక్షురాలుగా రాధా ప్రవీణ పద్మరాణి, ప్రేమలత సహాయ కార్యదర్శులుగా కవిత సరస్వతి భూదేవి 20 మందిని ప్రాజెక్టు కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. అంగన్వాడి టీచర్ల సమస్యలపై సిఐటియు ఎర్రజెండా అనేక పోరాటాలు నిర్వహించిందని భవిష్యత్తులో అనేక పోరాటాలు నిర్వహిస్తామని నూతన కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, చేవెళ్ల ప్రాజెక్టు,సెక్టార్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

## అంజయ్య నగర్ వినాయక మండపంలో విజేతలకు బహుమతులు

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)** ఓల్డ్ బోయినపల్లి119వ డివిజన్ అంజయ్యనగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పంచముఖి వినాయకుని మండపంలో పలువురు విజేతలకు కార్పొరేటర్ ముద్దం నర్సింహ యాదవ్ శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర వెజిటేబుల్స్ యజమాని నరేష్ కు మొదటి బహుమతి హొండా యాక్టివా,2వ బహుమతి2.5గ్రాముల బంగారం బహుమతి పి అంజి,3వ బహుమతి ఫ్రైజ్ 2.5 గ్రాముల బంగారం తేజ,4వ బహుమతి 50గ్రాముల వెండి చరణ్,5వ బహుమతి 50గ్రాముల వెండి,6వ నగదు బహుమతి 2వేల500(భానుక మల్లికార్జున్)విష్ణు గౌడ్,7వ నగదు బహుమతి 2వేల500(కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్)సాన్వి, 8వ నగదు బహుమతి 2వేల500(గురుకృప ఫర్నిచర్ వర్క్స్)పవన్ తేజ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బానుక మల్లికార్జున్,మాజీ కౌన్సిలర్ మక్కల నర్సింగ్ యాదవ్,అంజయ్య నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు,భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మహేశ్వరం రిపోర్టర్ పై కానిస్టేబుల్ అత్యుత్సాహం

**-బయటికి వెళ్లిపో నీకేం సంబంధం అంటూ రిపోర్టర్ పై శివమెత్తిన మహేశ్వరం కానిస్టేబుల్**


**-వివాదాలకు కారణమైన శ్రీ చైతన్య స్కూల్ పై పోలీసులు తీసుకుంటారా**



**మహేశ్వరం, సెప్టెంబర్ 06, (ప్రజా జ్యోతి)** వివాదాలను అదుపు చేయాల్సిన పోలీస్ కానిస్టేబుల్ గొడవలో అత్యుత్సాహం ప్రదర్శించాడు, శ్రీ చైతన్య పాఠశాలలో ఏబీవీపీ నాయకులు చేస్తున్న గొడవను కవర్ చేయడానికి వెళ్ళిన బిగ్ టివి రిపోర్టర్,పై కానిస్టేబుల్ రమేష్ వీడియో తీయొద్దు అంటూ అత్యుత్సాహం ప్రదర్శించాడు. ఎందుకు తీయొద్దు సార్ అంటూ మర్యాదగా మాట్లాడుతున్న రిపోర్టర్ ను నువ్వేవరు అడగడానికి బయటకి వెళ్ళిపో అంటు బెదిరించాడు అంతకుముందు ఆ పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ లో పడి విద్యార్థికి గాయాలైన విషయం గురించి తెలియకుండానే దురుసుగా రిపోర్టర్ పై ఏం చేస్తావ్ రా నువ్వు అంటూ బయటికి వెళ్లిపో నీకేం సంబంధం అంటూ శివమెత్తాడు మరి వివాదాలకు కారణమైన శ్రీ చైతన్య స్కూల్ పై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు శ్రీ చైతన్య స్కూల్ కు ఎందుకు పోలీసులు సపోర్ట్ చేస్తున్నారు. పోలీసుల అత్యుత్సాహం చూస్తుంటే పలు అనుమానాలు కలుగుతున్నాయని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మీడియాపై పోలీసుల అత్యుత్సాహం ఏంటి అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# కులమతాలకు అతీతంగా పండుగలు చేసుకోవడం గర్వకారణం

**పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రారెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** కులమతాలకు అతీతంగా పండుగలు చేసుకోవడం గర్వకారణంగా ఉందని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బస్తీలోని రోడ్ నెంబర్ 10 బి బ్లాక్ లో నెక్సజన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని నిమజ్జన వేడుకల్లో భాగంగా నవరాత్రులు పూజించబడిన లడ్డు వేలం పాటలో కులమతాలకు అతీతంగా ఆన్సర్ కుటుంబ సభ్యులు 1,10,000/-(ఒక లక్ష పదివేల రూపాయలకు) లడ్డును కైవసం చేసుకుని ప్రతి ఒక్కరిని ఆశ్చర్యపరిచారు. కార్యక్రమంలో డి. నాగేందర్, రవి, అఖిల్ ,చింటూ, సుమన్, సాయికిరణ్ రెడ్డి , స్థానిక నేతలు, సభ్యులు పాల్గొన్నారు.

# గణపయ్యకు ఘనంగా పూజలు నిర్వహించిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్

**- 200 మంది మహిళలచే ఘనంగా కుంకుమార్చన**





**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ గణేష్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథుని పూజలు ఘనంగా నిర్వహించారు. సుమారు 200 మహిళలుచే కుంకుమార్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రోజా దేవి రంగారావు ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి 200 మహిళలకు శాలువలతో సన్మాన కార్యక్రమము నిర్వహించారు. కనివిని ఎరుగని రీతిలో మహిళలకు, కాలనీవాసులకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సుధాకర్ రావు, శ్రీధర్ రావు, చంగల్ రెడ్డి, శ్రీనివాసరావు, జలంధర్ రెడ్డి, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సుభాషిని, మంజుల, అన్నపూర్ణ, లక్ష్మి, శ్రీవాణి, కరుణ లత, ప్రతిరోజు ఎంతో ఓపికగా స్వామి వారికి సేవలు చేశారని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. అనంతరం కాలనీ భక్తులు యూత్ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులకు పూజారి కిరణ్ పంతులు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ నవరాత్రుల్లో పాల్గొన్న కాలనీవాసులకు ప్రజానీకానికి భక్తులకు జె పురంధర్ రెడ్డి అధ్యక్షులు పేరుపేరునా చేతులెత్తి నమస్కారాలు తెలియజేశారు.

# వ్యాపారంగంలో పెట్టుబడులకు దుబాయ్ భూతల స్వర్గం

**- ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో దుబాయ్ నగర నిర్మాణాన్ని మార్గదర్శిగా తీసుకుంటాం**

**-నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** హైటెక్ సిటీలోని అవాసా హోటల్ లో అమాజా రియల్ ఎస్టేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక దుబా య్ ప్రాపర్టీ ఈవెంట్ ను నారెడ్కో తెలంగాణ ఉపాధ్యక్షుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రారంభించారు. ప్రసిద్ధ రాజకీయ జ్యోతిష్యశాస్త్రవేత్త, డా. వినీత్ భట్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ నిర్మాణ రంగంలో హైదరాబాద్ వాసులు ఇప్పుడు దుబాయి లో కూడా పెట్టుబడులు పెట్టొచ్చు, నిర్మాణరంగంలో రిజిస్ట్రేషన్ లు కూడా ప్రారంభం అయ్యాయని, ప్రపంచానికి నిర్మాణ రంగంలో తలమానికం దుబాయ్ ఉందని, నిర్మాణరంగంలో హైదరాబాద్ కూడా దుబాయ్ తో పోటీపడుతున్నారు. వ్యాపార, నిర్మాణరంగంలో నూతన ఒరవడిలో సృష్టించడం లో దుబాయ్ ముందుంది అన్నారు. ఎగ్జిబిటర్లను కలుసుకొని దుబాయ్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్లలో ఉన్న అవకాశాలు, తాజా గోల్డెన్ వీసా విధానాలు, తెలంగాణ, దుబాయ్ రియల్ ఎస్టేట్ రంగాల పరస్పర అభివృద్ధి గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అమాజా దుబాయ్ ప్రాపర్టీ షో సభ్యులు, జాయెద్ అలీ, సుల్తాన్, మహమ్మద్ అబ్దుల్లా, నౌర్సినే కెబికయే, ఆయా దెర్రాడ్జ్, అబ్దుల్ మజీద్ తెక్కట్, అబాంబ్ యూస్సేఫ్, అమిన్ ఇబ్రహీం, అనిల్ కుమార్ నాయుడు సుంకర, శ్రీరంగం అర్బన్ సిఎఫ్ఓ పులి నాగరాజు, అంబటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మండల బెస్ట్ టీచర్ గా రాజేశ్వరి

**- వివరాలు వెల్లడించిన మండల విద్యా అధికారి, ఎస్సీ ఎస్టీ కమిషన్ స్టేట్ చైర్మన్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాజేశ్వరి ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా అక్బర్ పేట్ భూంపల్లి మండల విద్య అధికారి అంజా గౌడ్, ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల వివరాలను వెల్లడించారు. సిద్దిపేట జిల్లా, అక్బర్ పేట్‌బి భూంపల్లి మండలం, భూంపల్లి గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు గా బాధ్యతలు నిర్వహిస్తున్న రాజేశ్వరి బెస్ట్ టీచర్ గా గుర్తింపును పొందారు. 8 సంవత్సరాలలో పాఠశాలలో ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఉపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తూనే పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలిగా విద్యార్థులకు విద్యాబోధన చేశారు. 8 సంవత్సరాలుగా తాను చేస్తున్న సేవలకు గుర్తింపుగా ఆమె మండల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎన్నికయింది. బెస్ట్ టీచర్ అవార్డు రావడం పట్ల రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు. ఇది తనకు దక్కిన అపూర్వ గౌరవం అని అన్నారు. పాఠశాల విద్యలో తాను మరింత గౌరవప్రదంగా పనిచేస్తానని వెల్లడించారు.



# ఘనంగా మహ్మద్ పీర్ బాబాన్ సబ్ ఉర్సు ఉత్సవాలు

**- ఒంటెలు,గుర్రాల పై పీఠాధిపతిని ఊరేగింపు**

**- గంధం (సందల్)తో దర్గా వద్ద ప్రత్యేక పూజలు**



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):**పుల్కల్ కుల మతాలకు అతీతంగా ఉర్సు ఉత్సవలలో భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని,దేవుని కృపకు పాత్రులవుతాని దర్గా పీఠాధిపతి మహమ్మద్ అబిద్ హుస్సేన్ సత్తారుల్ ఖాద్రి సాహెబ్ అన్నారు.సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని సింగూర్ గ్రామం లోని దర్గా వద్ద గత రెండు రోజులు గా హజారత్ మహమ్మద్ బాబాన్ షా వలీ.(ర. హ) దాదా హజాద్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు .ఉత్సవాలలో వివిధ జిల్లాల నుండి భక్తులు భారీ సంఖ్యలో హాజరై పూజలు చేశారు.శనివారం సాయంత్రం పీఠాధిపతిని ఇంటి నుండి గంధం (సందల్) ఒంటెలు, గుర్రాల పైన కూర్చోబెట్టి బ్యాండ్ మేళాలతో గ్రామ పురవీధుల గుండా శోభయాత్ర నిర్వహించారు.భక్తులతో కలిసి ఆయన దర్గా వద్దకు చేరుకొని గంధం సంధాల్, రోజ్ వాటర్,గులాబీ పువ్వులతో దర్గా వద్ద ప్రత్యేక పూజలు చేశారు.శనివారం సాయంత్రం యువకులకు వాలీబాల్ పోటీలు నిర్వహించగా 18 టీములు పాల్గొన్నాయి. దీనిలో విజేతలుగా నిలిచిన ప్రథమ బహుమతి సంగారెడ్డి, ద్వితీయ బహుమతి సింగూర్ యువ చైతున్య టీంలకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గా రెడ్డి,దర్గా ఫీఠధాపతి ఇద్దరి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టేకుర్ దర్గా ఇంతియాజ్ సాహెబ్,జహీరాబాద్ దర్గా హరుణ్ సాహెబ్, బోడ్మట్ పల్లి హషం సాహెబ్,సద్దాం సాహెబ్ కర్ణాటక,గౌస్ సాహెబ్ కర్ణాటక పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవాల్లో గోవర్ధన్,రామచందర్ రెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్, వీరారెడ్డి,ఎర్ర గంగారాం, మధుసూదన్,ఎర్ర నాగరాజు, దత్తు,ఎర్ర వెంకట్, మన్నే విజయ్,చెన్నాగౌడ్,ఎర్ర శేఖర్,పి.యదయ్య, దర్గా కమిటీ మెంబెర్స్ సయ్యద్ అజ్మత్, నఖీబ్, ఖయ్యుమ్, ఇస్మాయిల్ సింగూర్ గ్రామ ప్రజలు తదితరులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలి

**- పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి) :** ప్రధమ పూజలు అందుకునే గణనాథుడు ప్రజలందరిని చల్లగా చూడాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేర్లింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 20, 16సి వద్ద స్థానికులు ఏర్పాటు చేసిన పలు వినాయక మండపాలలో పాపిరెడ్డి నగర్ కాంటెస్టడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి జగద్గిరిగుట్ట సీఐ నరసింహ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ ని, శ్రీధర్ రెడ్డినీ ఇతర నాయకులను వినాయక మండప పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాన్ని పంచిపెట్టారు .ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ చాలా వరకు నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని, అందరూ ఆ స్వామి వారిని భక్తిభావనతో ప్రశాంత వాతావరణంలో తగు జాగ్రత్తలు తీసుకొని నిమజ్జనం చేయాలని కోరారు. అదేవిధంగా ప్రజలందరూ ఆధ్యాత్మిక చింతనతో పాటు పది మందికి సహాయపడే విధంగా అలవర్చుకోవాలని శ్రీధర్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి,మాయ రాజయ్యగంగుల రాజి రెడ్డి,పర్వతాలు యాదవ్,చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి,ఈరెడ్డి దేవేందర్ రెడ్డి,మాయ బాలనర్సయ్య,ఎడ్ల సంపత్ రెడ్డి,మల్లేశ్ యాదవ్,డాకురి అక్కిరెడ్డి,కర్ల తిరుపతి రెడ్డి,శరత్ రెడ్డిసాయి,బి వి కే శ్రీకాంత్,దొడ్ల సాయిరెడ్డి,సంతోష్,సుభోద్,అవినాష్, జగన్ మోహన్ రెడ్డి,అశోక్,పవన్, వెంకట్ రెడ్డి,క్రాంతి, నవీన్ రెడ్డి,శివ, రంగా రెడ్డి,హరీష్, సాయిబాబ, సత్యప్రసాద్, స్కైలాబ్,ఉదయ్, ప్రశాంత్, రాజేంద్ర,వంశీ, వివేక్, నవీన్, భరత్,సింహ, రమణ్, షణ్ముఖ చారి రామ్ సింగ్,నిమై,సాయినాథ్, లక్ష్మమ్మ యాదవ్,కవిత, సంధ్య,భూ లక్ష్మీ నాయకులు, వినాయక మండపం నిర్వాహకులు పాల్గొన్నారు.

# వినాయకుని ఘనంగా నిమర్జనం

**- శ్రీ లక్ష్మీనరసింహస్వామి డెవలప్మెంట్ కమిటీ సభ్యులు**

**-వేలం పాటలో లడ్డు ను కైవసం చేసుకున్న**

**- శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభివృద్ధి కమిటీ మెంబర్ ఉప్పునూతల యాదయ్య**

**- ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర ముదిరాజ్**





**మహేశ్వరం, సెప్టెంబర్ 05,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామంలో నీ శ్రీ క్షేత్రగ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో నెలకొల్పినట్టి వినాయకుని చేతిలోని లడ్డు తొమ్మిది రోజులు నవరాత్రులు జరుపుకున్న వేలంపాటలో లడ్డు ను శ్రీ లక్ష్మీనరసింహస్వామి డెవలప్మెంట్ కమిటీ మెంబర్ అయిన ఉప్పునూతల యాదయ్య కైవసం చేసుకున్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఘనంగా నిమర్జనం కార్యక్రమాన్ని నిర్వహించారు. డప్పు చప్పులతో జై బోలో గణేష్ మహారాజ్ అంటూ నినాదాలు చేసుకుంటూ నిమర్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర ముదిరాజ్, పిట్టల శ్రీశైలం, పాశం నరసింహారావు ఎరుకల సహదేవ్, లాలయ్య, ఉప్పునూతల యాదయ్య, శ్రీశైలం మురళీకృష్ణ, ప్రసాద్, కందికంటి బాబు, గోనెమోని శ్రీకాంత్, శివ శేఖర్ జంగయ్య, సత్యనారాయణ, యు సత్తయ్య, ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ మెంబర్స్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపు కొత్త పింఛన్లకై కలెక్టరేట్ ముట్టడి

**- విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య**

**- ఈ నెల 8న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి**

**- పింఛనుదారులంతా యుద్ధానికి సన్నద్ధం కావాలి**

**- కలెక్టరేట్ ముట్టడికి తండోపతండాలుగా కదలాలి**



**యాచారం, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పింఛన్లు పెంచుతామని హామీ ఇచ్చి పింఛన్లు పెంచకపోగా దాదాపు 20 నెలలుగా కాలయాపన చేస్తుందని విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య అన్నారు. పింఛనుదారులకు పింఛన్లు పెంచాలని కొత్త పింఛన్లు మంజూరు చేయాలని శనివారం నియోజకవర్గంలో విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కాళ్ల జంగయ్య అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు, జిల్లా ఇన్చార్జి మూసాయిపేట యాదగిరి, జంగయ్య మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక పింఛన్లు పెంచకపోవడంతో పింఛనుదారులకు నిరాశే మిగిలించిందన్నారు. పింఛన్లు పెంచకపోవడం వల్లే పింఛనుదారులంతా రోడ్లపైకి రావలసిన పరిస్థితి నెలకొందన్నారు. నేటికీ పింఛన్లు పెంచకపోవడంతో ప్రభుత్వానికి పింఛనుదారుల పట్ల ఉన్న శ్రద్ధ ఏమిటో స్పష్టం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై పింఛనుదారులంతా యుద్ధానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. తక్షణమే పింఛన్లు పెంచాలని కొత్త పింఛన్లు మంజూరు చేయాలని లేని క్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పింఛనుదారుల సత్తా ఏమిటి చూపిస్తారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పింఛన్ల పెంపు కోసం ఈనెల 8న కలెక్టరేట్ ముట్టడిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు చెప్పారు. ముట్టడిలో పింఛన్దారులంతా తండోపతండాలుగా కదలి వచ్చి పాల్గొని విజయవంతం చేయాలని మరోసారి పిలుపునిచ్చారు. సమావేశంలో విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున శ్రీనివాస్ చారి, జిల్లా అధ్యక్షులు యాచారం జంగయ్య తదితరులు ఉన్నారు.

# చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం



**చేవెళ్ల సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి):**కేసుల సత్వర పరిష్కారానికి అదనపు కోర్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావిలి తెలిపారు. శనివారం చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి అభినందన్ కుమార్ శావిలి, రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్, చేవెళ్ల జిల్లా అదనపు న్యాయమూర్తి ప్రదీప్ నాయక్, సీనియర్ సివిల్ జడ్జి దశరథ రామయ్య, సివిల్ జడ్జి వినోద్ కుమార్ ఉపాధ్యాయ స్థానిక ఎమ్మెల్యే యాదయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేవెళ్ల పట్టణంలో న్యాయసేవలను మరింత అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు నిర్మించినట్లు తెలిపారు. ఈ కోర్టు స్థాపనతో కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉందని చెప్పారు. న్యాయ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో అదనపు కోర్టుల ఏర్పాటుకు హైకోర్టు కృషి చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక మండపంలో ఘనంగా కుంకుమార్చన మహోత్సవం

### పూజలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీ నాగేష్ యాదవ్



**శామీర్ పేట్, సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి)** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తూముకుంట లో కుంకుమార్చన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. శనివారం తూముకుంట మున్సిపాలిటీలోనీ ఏం ఏం రెడ్డి కాలనిలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద కుంకుమార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీ నాగేష్ యాదవ్ పాల్గొన్నారు. కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి కాలనీ వాసులు అత్యంత భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటున్నట్లు మాజీ కౌన్సిలర్ తెలిపారు. ప్రజలను భక్తితో ఉత్సవ వేడుకలను నిర్వహించడంతో తూముకుంట ఆనందంతో నిండిపోయింది.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో లడ్డు వేలం



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి )** గణేష్ నవరాత్రి ఉత్సవాళ్ళో భాగంగా పిర్యాది గూడ లోని భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం అంగరంగ వైభవం గా నిర్వహించారు, అంతకు ముందు లడ్డు వేలం పాట లో బండారు రాజు లక్ష్మి దంపతులు 85 వేల రూపాయలతో కైవసం చేసుకున్నారు, అనంతరం రుద్ర వివేక్ సాని చిన్న లడ్డు ను కైవసం చేసుకున్నారు,అమర్ మోటర్స్ కు చెందిన లక్కీ ద్వారా లక్ష రూపాయల విలువ గల స్కూటీ బైక్ ను తీరగాని రవి తేజ గెలుచుకున్నాడు,అనంతరం గణపతి మేడలో ఉన్న రూపాయల దండ ఊర వంశీ కైవసం చేసుకున్నాడు, ఈ సందర్బం గా వీరిని శాలువా తో సన్మానం చేశారు, అనంతరం యూత్ సభ్యుల ఆర్కెస్ట్రా ప్రేక్షకులను ఆనందింప జేశాయి,కార్యక్రమం లో ఆకుల మధుకర్, హరి కృష్ణ,

## అందరికీ ఆకాశనియంగా నిలిచిన సర్దార్ పటేల్ గణేషుడు

- సర్దార్ పటేల్ గణేష్ అన్నదానం నిర్వహించిన
- అన్నదాన ప్రభు లింగం ఆంజనేయులు దంపతులు
-అన్నదాన కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న గ్రామస్తులు



**మహేశ్వరం, రావిరాల సెప్టెంబర్ 06, (ప్రజా జ్యోతి)** గణేష్ ఉత్సవాలు నిర్వహించడంలో రావిరాల గ్రామానికి చెందిన భక్తులు పోటీ పడుతూ ఉంటారు. అంగరంగ వైభవంగా రావిరాల గ్రామంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా రావిరాల గ్రామంలో సర్దార్ పటేల్ గణేషుడు అందరిని ఆకర్షించింది. సర్దార్ పటేల్ వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమం అన్నదాన ప్రభు లింగం ఆంజనేయులు దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా లింగం ఆంజనేయులు ముదిరాజ్ మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని భగవంతుని అవకాశం కల్పించిన పట్ల ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అన్నదానం కార్యక్రమాలు నిర్వహించడం లింగం ఆంజనేయులు దంపతులను గ్రామస్తులు భక్తులు ఆశీర్వదించారు.

## అంగరంగ వైభవంగా కొనసాగిన వినాయకుడి నిమజ్జన శోభాయాత్ర



**శామీర్ పేట్,సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి)** వినాయక చవితి వేడుకలకు కొలువుదీరి భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులపాటు పూజలందుకున్న గణ నాథుడికి ఉద్దెమర్రి శివాలయం కమిటీ సభ్యులు బై బై చెప్పారు.వెళ్ళిరావయ్య గజాముఖ గణపయ్య అంటూ వీడ్కోలు పలుకుతూ భక్తుల కేరింతల నడుమ గణనాథుని గంగమ్మ ఒడికి చేర్చారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మున్సిపాలిటీనీ ఉద్దెమర్రి శివాలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన బొజ్జ గాణపయ్యకు





తొమ్మిది రోజులపాటు భక్తి శ్రేద్ధలతో పూజలు చేసి శుక్రవారం రాత్రి నిమజ్జనం చేశారు.ముందుగా లంబోధరుడికి అతి ఇష్టమైన లడ్డు ను వేలం వెయ్యగా యాంజాల దయాకర్ రెడ్డి దంపతులు రూ. 33,500 వేలకు వేలంలో లడ్డును కైవసం చేసుకున్నారు. అనంతరం గణనాధుని శోభాయాత్ర భక్తుల కోలాహలలు, కేరింతల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అడుగడుగునా యువత కేరింతలు, నృత్యాలు చేస్తూ గణేశుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. మేళవాయిద్యాల నడుమ యువకులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. గణపతి బప్పా మోరియా' అంటూ చేసిన నినాదాలు ఉద్దెమర్రి వీదుల్లో మార్మోగాయి. యువకులు పార్టీలకు అతీతంగా నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై నిమజ్జనాన్ని కన్నుల పండుగగా జరిపారు.

## అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

### మాజీ ఎంపీటీసీ లక్ష్మీపతి గౌడ్

### బిజెపి పార్టీలో నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు




**యాచారం, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని మాజీ ఎంపీటీసీ ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్ అన్నారు. నల్లవెల్లిలో లక్ష్మీపతి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన బిజెపి పార్టీ యువ నాయకులు రమావత్ చందర్ తోపాటు పలువురు యువ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. లక్ష్మీపతి గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం లక్ష్మీపతి గౌడ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమానికై ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తుందని అన్నారు. సంక్షేమ పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాదరణ పొందుతుందని అన్నారు. అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని అభివృద్ధి సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కానమోని జంగయ్య, ఉపాధ్యక్షులు కాసాని వెంకటయ్య, కార్యనిర్వహణాధికారి యెమ్మె శ్రీశైలం, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు గొరిగె హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ గణేశా బై బై బై

- అత్యంత వైభవంగా ప్రారంభమైన బాలాపూర్ గణేశా శోభాయాత్ర
- బాలాపూర్ గణేష్ డిని లక్షల సంఖ్యలో దర్శించుకున్న భక్తులు
- బాలాపూర్ గణేశుడిని దర్శించుకున్న అతిరథ మహారథులు
- ట్యాంక్ బండ్ 12 వ క్రేన్ వద్ద బాలాపూర్ గణేష్ విగ్రహం నిమజ్జనం



**మహేశ్వరం, సెప్టెంబర్ 06,(ప్రజా జ్యోతి)** తొమ్మిది రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుడి పూజలు అందుకున్న బాలాపూర్ విఘ్నేశ్వరుడి ఎంతో ఎదురుచూసిన లడ్డు వేలంపాట లో గత సంవత్సరం కంటే ఎక్కువగా 35 లక్షలకు కర్మన్ ఘాట్ చెందిన దశరథ గౌడ్ బాలాపూర్ విఘ్నేశ్వరుడు లడ్డుని కైవాసం చేసుకున్నారు. అనంతరం విఘ్నేశ్వరుడి శోభాయాత్ర ప్రారంభమైంది.గణేశుడి శోభాయాత్ర బాలాపూర్ నుండి 16 కిలోమీటర్ల మేర కొనసాగనుంది. ఈ శోభాయాత్ర చాంద్రాయణగుట్ట, ఫలక్నుమా, చార్మినార్, అఫ్జల్గంజ్, ఎంజే మార్కెట్, అబిడ్స్, లిబర్టీ చౌరస్తా మీదుగా హుస్సేన్ సాగర్ అప్పర్ ట్యాంక్ బండ్



12 వ క్రేన్ వద్ద బాలాపూర్ గణేష్ విగ్రహం నిమజ్జనం చేసిన ఉత్సవ సమితి నేతలు బాలాపూర్ విఘ్నేశ్వరుడి వెంట లక్షలాది భక్తులు తరలి వెళ్లారు. చివరిసారిగా ఆయన నిమర్జనం కనులారా చూసేందుకు భక్తులు భక్తిశ్రద్ధలతో ఆయన నామాలను జపిస్తూ శోభాయాత్రలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన సైబరాబాద్ సీపీ



**శామీర్ పేట్, సెప్టెంబర్ 06,(ప్రజాజ్యోతి)**శామీర్ పేట్ చెరువు లో జరుగుతున్న గణేష్ నిమజ్జన శోభయాత్ర ఏర్పాట్లను శనివారం సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి పరిశీలించారు. నిమజ్జనం జరగనున్న చెరువు వద్ద బందోబస్తు ఏర్పాట్లు, లైటింగ్, గజ ఈతగాళ్ళు, మంచినీటి వసతి ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.వివిధ ప్రాంతాల నుంచి గణపతి ప్రతిమలను నిజమజ్జనానికి తీసుకురానున్న దృష్ట్యా ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వాహనాల రూట్ క్లియర్, ట్రాఫిక్ మళ్లింపు ప్రాంతాలను సీపీ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జనానికి సంబంధించి అన్నిప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరిగేలా భద్రతను కట్టుదిట్టం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ డీసీపీ కోటి రెడ్డి,వెంకటేశ్వర్లు,ఏసీపీ బాలగంగిరెడ్డి,వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు శ్రీనాథ్, గురువయ్య, మధుసూదన్, రాజు తదితర సిబ్బంది హాజరయ్యారు.

### శంషాబాద్ మున్సిపాలిటీ రాళ్లగూడలో లడ్డు వేలంపాటలో 4.51 లక్షలకు ప్రవీణ్ కుమార్ రెడ్డి కైవసం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని రాళ్లగూడ లోని హనుమాన్ దేవాలయం వద్ద హనుమాన్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయకుని నిమర్జనం సందర్భంగా శనివారం లడ్డు వేలం పాటలో 4 లక్షల 51 వేలకు రాళ్లగూడకు చెందిన చలివెంద్రి ప్రవీణ్ కుమార్ రెడ్డి కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న చలివెంద్రి ప్రవీణ్ కుమార్ రెడ్డిని కాలనీ అసోసియేషన్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి లడ్డూలను అందజేశారు.ఈ కార్యక్రమంలో చలివేంద్ర పూజ, రిత్యా రెడ్డి, రిషిక్ రెడ్డి, హనుమాన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు యశ్వంత్ రెడ్డి, కోశాధికారి సుఖీశ్వర్ రెడ్డి, సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.నాయకులు పానుగంటి పర్వతాలు, బండి శ్రీకాంత్ యాదవ్, ప్రకాష్ నగర్ అధ్యక్షులు బద్దం మోహన్ రెడ్డి, ఈశ్వరయ్య, సుధాకర్ రెడ్డి, సుదర్శన్, రాజేందర్ గౌడ్, నాగార్జున, శివారెడ్డి, నర్సింహులు గౌడ్, సంతోష్ రెడ్డి, బండ్ల శ్రీనివాస్ యాదవ్, నర్ర గిరి తదితరులు పాల్గొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 148 వ వారం అన్న ప్రసాద వితరణ

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** చందానగర్ డివిజన్ పరిధిలో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం శనివారం తో 148 వ వారం పూర్తి అయింది. శనివారం చేపట్టిన 148 అన్న దాన కార్యక్రమంలో సుమారు 1800 మంది పాల్గొన్నట్లు హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఫౌండేషన్ సభ్యులు తగిన ఏర్పాట్లు చేపట్టారు.



# బిసి రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీదే

### - టీపీసీసీ ప్రచార కార్యదర్శి అంగోత్ వెంకటేష్



**యాచారం, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** బీసీ రిజర్వేషన్లు అమలు చేసే ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని టిపిసిసి ప్రచార కార్యదర్శి అంగోత్ వెంకటేష్ అన్నారు. శనివారం వెంకటేష్ మండల కేంద్రంలో మాట్లాడారు. రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ఆశయాల మేరకు ఎవరి జనాభా ప్రకారం వారి వాటా ఉండా లన్న లక్ష్యంతో బీసీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని అన్నారు. కులగణన, బిసి కమిషన్, డెడికేషన్ కమిషన్, క్యాబినెట్ సమావేశంలో ఆమోదం, అసెంబ్లీ ఆమోదం, ఆర్డినెన్స్, అసెంబ్లీలో రిజర్వేషన్లు పరిమితి ఎత్తివేస్తూ బిల్లు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేసిందన్నారు. రాజకీయ, సాంకేతిక, న్యాయ పరమైన అడ్డంకులు వచ్చినా ఎదుర్కొని నేడు బిసిల రిజర్వేషన్లు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చేసి చూపించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధిని ఎవరు శంకించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంపిన బిల్లులను ఉద్దేశపూర్వకంగా బీజేపీ కాలయాపన చేస్తుందనీ బీసీ వ్యతిరేక బీజేపీని బీసీలు సాగనంపాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ.. బీసీ బిల్లులను ఆమోదించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

# శంషాబాద్ మండలం నర్కుడలో లడ్డు వేలంపాటలో 4.75 లక్షలకు బుర్కుంట సంజీవ కైవసం

**- మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నిమర్జనం వేడుకలు**

**- 4.75 లక్షలకు లడ్డు కైవసం చేసుకున్న బుక్కుంట సంజీవను సన్మానించిన మున్నూరు కాపు సంఘం నాయకులు**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కడలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని నిమర్జనం సందర్భంగా శనివారం లడ్డు వేలం పాట పోటాపోటీగా సాగింది ఈ వేలం పాటలో 4 లక్షల 75 వేలకు నర్కుడకు చెందిన, బిజెపి మండల ఉపాధ్యక్షుడు బుర్కుంట సంజీవ కైవసం చేసుకున్నారు. లడ్డు కైవసం చేసుకున్న బిజెపి మండల ఉపాధ్యక్షుడు బుర్కుంట సంజీవను మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి లడ్డూలను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గణేష్ నవరాత్ర ఉత్సవాలలో 11 రోజులు పాటు పూజలు అందుకున్న గణనాధుని లడ్డును వేలంపాటలో కైవసం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉంటారని అన్నారు. మున్నూరు కాపు సంఘం నాయకులకు నిర్వాహకులకు గ్రామస్తులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా గణేష్ నిమర్జనం వేడుకల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బుక్క వేణుగోపాల్, బుర్కుంట గోపాల్,సతీష్, నాగేష్,భాస్కర్,శ్రీధర్, సాయికృష్ణ,నవీన్,అరవింద్,శ్రీనివాస్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# రికార్డు ధర పలికిన బాలాపూర్ లడ్డు

**- బాలాపూర్ లడ్డూ అక్షరాల 35 లక్షలు**

**- బాలాపూర్ లడ్డూ 35 లక్షలకు దక్కించుకున్న**

**- కర్మన్ ఘాట్ కు చెందిన లింగాల దశరద్ గౌడ్**

**- గత సంవత్సరం కంటే రూ.4.99 లక్షలు ఎక్కువ**



**బాలాపూర్, మహేశ్వరం, 06,(ప్రజా జ్యోతి)** ప్రతిష్టాత్మక బాలాపూర్ గణేశ్ లడ్డూ ఈ సంవత్సరం రికార్డు స్థాయిలో లడ్డు ధర పలికింది. కర్మన్ ఘాట్ కు చెందిన లింగాల దశరద్ గౌడ్ రూ.35 లక్షలకు లడ్డూ చేజిక్కించుకున్నారు. గతేడాది కంటే ఈసారి రూ.4.99 లక్షలు ఎక్కువ పలికి రికార్డు బద్దలు కొట్టింది. అంతకు ముందు 1,116 ప్రారంభమైన వేలంపాటలో మొత్తం 38 మంది సభ్యులు పాల్గొన్నారు. గత వేలం పాటల్లో లడ్డూ దక్కించుకున్న 31 మందితో పాటు మరో ఏడుగురు హాజరయ్యారు. వీరు రూ.30.01లక్షలతో పాటు రూ.5 వేల నాన్ రిఫండబుల్ డిపాజిట్ చేశారు. హెూరాహెూరీగా సాగిన వేలంలో ఎల్బీనగర్ సామ ప్రణిత్రెడ్డి, కంచర్ల శివారెడ్డి, సామ రాంరెడ్డి, మర్రి రవికిరణ్ పోటీపడ్డారు. కాగా... గతేడాది ఈ లడ్డూను 30.01 లక్షలకు కొలను శంకర్ రెడ్డి దక్కించుకున్నారు. లడ్డు దక్కించుకున్న లింగాల దశరద్ గౌడ్ మాట్లాడుతూ బాలాపూర్ లడ్డు దక్కించుకోవడానికి గత ఆరు సంవత్సరాల నుంచి ప్రయత్నం చేస్తున్నానని కానీ ఎప్పుడూ నాకు లభించలేదని ఈ సంవత్సరం గణనాథుడు ఆశీర్వదించాలని నాకు లడ్డు దక్కడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు.



# ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే తెలుపగలరు



**కేశంపేట సెప్టెంబర్ 6( ప్రజా జ్యోతి )**రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు, మండలంలో 12 %వీూజ% మరియు 1 %ూజ% స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం ప్రచురించిన ఓటర్ లిస్టులో అభ్యంతరాలు ఉంటే ఈనెల 8వ తేదీ లోపల తెలుపగలరని ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంతోపాటు గ్రామ పంచాయతీలలో ఎంపీటీసీ ల ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితా ఉంచారు. 29 గ్రామపంచాయతీలలోని 12 ఎంపీటీసీ స్థానాలకు 61 పోలింగ్ బూత్ లను గుర్తించి వాటి యొక్క ముసాయిదా పోలింగ్ బూత్ ల వివరాలు మండల పరిషత్ కార్యాలయంలో పబ్లిక్ చేయడం జరిగినది ఇట్టి విషయంలో ఏమైనా అభ్యంతరాలు, సలహాలు ఉంటే ఈ నెల 8 తారీఖు వరకు మండల పరిషత్ కార్యాలయంలో తెలియజేయగలరని సూచించారు.మండలంలో మొత్తము36947 ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. అందులో 18316 పురుషుల ఓట్లు, 18631 స్త్రీ ఓట్లు మొత్తము 36947 నమోదైనట్లు పేర్కొన్నారు.

# బండ్లగూడ జాగీర్ కీర్తి రిచ్మండ్ విల్లాస్ లో రికార్డు బద్దలు కొట్టిన గణేష్ లడ్డు వేలంపాట

**వేలంపాటలో బాల గణేష్ టీం 2 కోట్ల 32 లక్షలకు కైవసం**
**గణేష్ నిమర్జనం వేడుకలు విల్లాస్ లో అంగరంగ వైభవంగా జరిగాయి**
**విల్లాస్ లోని యువతి,యువకులు మహిళలు, తీన్మార్ స్టెప్పులతో ఊరేగింపుగా వెళ్లి నిమర్జనం**
**గణేష్ లడ్డూ వేలం పాటలో వచ్చిన డబ్బులను పేద ప్రజల కొరకు ఖర్చు పెడతాం- కీర్తి రిచ్ మాన్ విలాస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి**







**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 06 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కడ లేని విధంగా గణేష్ లడ్డూ వేలం పాటలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీర్తి రిచ్మండ్ విల్లాస్ లో గణేష్ లడ్డూ వేలం పాట రికార్డ్ బద్దలు కొట్టింది. తొమ్మిది రోజులు పాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుని లడ్డూ వేలం పాట కీర్తి విల్లాస్ లో నిర్వాహకులు నిర్వహించారు. విల్లాస్ లో సుమారు 110 విల్లాస్ ఉండగా, అందులోని 25 మంది చొప్పున నాలుగు టీములుగా చోట బీమ్, శక్తిమాన్, బాల గణేష్, బాహుబలి టీములుగా ఏర్పడి వేలంపాట లో పాల్గొనడం జరిగిందని ఈ వేలం పాటలో 2 కోట్ల 32 లక్షలకు బాల గణేష్ టీం లడ్డును కైవసం చేసుకోవడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా కీర్తి రిచ్ పాండ్ విల్లాస్ అధ్యక్షుడు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గణేష్ వేలం పాట నిర్వహించడం జరుగుతుందని గత సంవత్సరం 1 కోటి 87 లక్షలు ధర పలికిందని, ఈ సంవత్సరం పోటీ బాగా పెరిగి 2 కోట్ల 32 లక్షలకు బాల గణేష్ టీం లడ్డూను కైవసం చేసుకుందన్నారు. లడ్డు వేలం పాటలో వచ్చిన డబ్బులను దివ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలోనే పేద ప్రజల విద్యకు, వైద్యానికి, విల్లాస్ లోని డ్రైవర్స్ పని మనుషుల అవసరాలకు వినియోగించడం జరుగుతుందన్నారు. ఇలాంటి వేలంపాటలు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు.అనంతరం గణనాథుని నిమర్జనం వేడుకలు ఘనంగా నిర్వహించారు విల్లాస్ లోని యువతి యువకులు మహిళలు వృద్ధులు సైతం తీన్మార్ స్టెప్పులతో డ్యాన్సులు చేస్తూ ఘనంగా ఊరేగింపుగా వెళ్లి నిమర్జనం చేశారు.ఈ కార్యక్రమంలో కీర్తి రిచ్మండ్ విల్లాస్ లోని అసోసియేషన్ నాయకులు, సభ్యులు, యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పదవిలో ఉండి పార్టీకి కొమ్ముకాయడం విడ్డూరం

**- స్పీకర్ పదవికి రాజీనామా చేసి రాజకీయాలు చేయండి**
**- విద్యా వ్యవస్థను మెరుగుపరచడం మరిచి పార్టీని గెలిపించండి అని చెప్పడం ఏమిటి**
**- స్పీకర్ పదవికి రాజీనామా చేసి రాజకీయాలు చేయండి**
**- వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 06(ప్రజా జ్యోతి):** అయ్యా స్పీకర్ గారు! మీకో దండం.. రాజ్యాంగ పదవిలో ఉండి కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాయడం విడ్డూరంగా ఉందని ఆ పదవికి రాజీనామా చేసి రాజకీయాలు చేయండని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పీకర్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండి అని ఉపాధ్యాయులకు చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే మన వికారాబాద్ జిల్లా విద్యాపరంగా అట్టడుగున ఉన్న సంగతి మరిచిపోయారా అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు చెప్పాల్సింది... విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి, మన జిల్లాను అగ్రగామిగా నిలపాలని. కానీ మీరు చేస్తున్నది ఏమిటి విద్యార్థులకు పాఠాలు చెప్పి ప్రయోజకులను చేయమని చెప్పాడనికి బదులు... కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చెప్తున్నారంటే దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నాని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పైన అంత ప్రేమ ఉంటే, స్పీకర్ పదవికి రాజీనామా చేసి, దర్జాగా కాంగ్రెస్ పార్టీ తరఫున రాజకీయాలు చేసుకోండని అప్పుడు మిమ్మల్ని ఎవ్వరు తప్పు పట్టరు అని హితవు పలికారు. స్పీకర్ కుర్చీలో కూర్చొని, ఇలా కాంగ్రెస్ పార్టీ తరపున వకాల్తా పుచ్చుకొని, మాట్లాడి, ఉపాధ్యాయులను అవమాన పరచడమే కాకుండా, రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవికి మచ్చ తెస్తున్నారనే విషయం గుర్తుపెట్టుకోండని సూచించారు.

# సబ్జీ మండి వినాయక లడ్డు మూడు లక్షలకు కైవసం చేసుకున్న పిట్టల సుజన్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** రూ.300000/-లకు పలికిన సబ్జి మండి గంగపుత్ర సంఘం వినాయక లడ్డు సబ్జి మండి లోని గంగపుత్రసంఘం గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక లడ్డు వేలంపాటలో పిట్టల సుజన్ రూపాయలు 300000/-లకు లడ్డును కైవసం చేసుకున్నారు గంగపుత్ర సంఘం అధ్యక్షులు దోర్తుల శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఆనందేశి వేణు బాబు గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు నాసా సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుర్రం సత్యనారాయణ మరియు కట్ట శ్రీకాంత్ కోశాధికారి చింత శ్రీకాంత్ గణేష్ ఉత్సవ సమితి మరియు గంగపుత్ర సంఘం సభ్యులు పిట్టల సుజన్ కి ఘనంగా శాలువాటు సన్మానం చేసి లడ్డును అందజేయడం జరిగింది.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రవీందర్ యాదవ్

**- కేసీఆర్ నాయకత్వంలో, కేటీఆర్ డైరెక్షన్ లో పోరాటానికి క్యాడర్ సిద్ధం**
**- రానుంది భారాస ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం**
**- ఇవన్నీ కాంగ్రెస్ చేస్తున్న కుట్రలో భాగమే -రవీందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి యువనేత, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.శ్రీవారిని ఉదయం ప్రత్యేకంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.కుటుంబంతో కలిసి తిరుమల వెళ్లిన ఆయన.. శ్రీవారిని తెలంగాణ సుభీక్షంగా ఉండాలని కోరుకున్నట్లుగా వెల్లడించారు. బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని, వరుణుడు శాంతించేలా చూడాలని వేడుకున్నట్లుగా తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని,ఇలాంటి ఎన్నో సంక్షోభాలను చూసిందని వెల్లడించారు. త్వరలో నే మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ప్రగతిని చూశామని, రానున్న రోజుల్లో భారాసను అధికారంలోకి తీసుకువస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.అధినేత కేసీఆర్ నాయకత్వంలో, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డైరెక్షన్ లో కార్యకర్తలు పోరాటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న కుట్రలో భాగంగా జరుగుతున్నట్లుగా అభిప్రాయపడ్డారు. త్వరలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రవీందర్ యాదవ్ పేర్కొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా లడ్డు వేలం పాట



**కేశంపేట సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి)** కులమతాలకు అతీతంగా లడ్డు వేలం పాట లో పాల్గొని లడ్డూను దక్కించుకున్న మైనార్టీ నేత సాజిద్ ఆదర్శంగా నిలిచారు. మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నేత సాజిద్ ఆదర్శంగా నిలిచారు. గ్రామంలో ప్రతిష్టించిన గణనాథుని వద్ద తొమ్మిది రోజులపాటు పూజలు అందుకున్న వినాయకుని లడ్డూ వేలంపాటలో పాల్గొని 25 వేల రూపాయలకు కైవాసం చేసుకున్నాడు. లడ్డు వేలం పాటలో మైనార్టీ నేత పాల్గొని లడ్డును తగ్గించుకోవడం పట్ల గ్రామస్తులు మత సంరశానికి ప్రత్యేకంగా నిలుస్తుందని పేర్కొన్నారు

## అంత్యక్రియలకుఆర్థిక సాయం అందించిన డాక్టర్ సంపత్ కుమార్



**బషీరాబాద్ సెప్టెంబర్06 ప్రజా జ్యోతి**వికారాబాద్ జిల్లాబషీరాబాద్ మండలం మంతటి గ్రామానికి చెందిన ఎస్సీ లక్ష్మప్ప మరణించడం జరిగింది, ఇట్టి విషయాన్ని గ్రామస్తులు బివీజి ఫౌండేషన్ డాక్టర్ సంపత్‌కుమార్ తెలపడం తోవారు అంత్యక్రియలకు ఆర్థికసాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అనంత్ రెడ్డి పటేల్, ఆనంద్ పటేల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శ నీయుడు

### -శ్రీ హంస వాహిని విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు



**తాండూర్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి :-** భారత ఉప రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శనీయుడని శ్రీ హంస వాహిని విద్యాలయ నిర్వహకురాలు ( పాఠశాల ప్రధానోపాధ్యాయులు) సంధ్యా రాణి పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల సిబ్బంది ప్రథమ ఉపాధ్యాయురాలు సంధ్యారాణిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు చెప్పారు. పాఠశాల నిర్వహణలో సోదర భావంతో ఉంటూ ఎంతో ఆదర్శనీయంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సారిక, రేణుక ,అఫ్రా,సానియా, అంజు, సంధ్యారాణి ఇతర సిబ్బంది కృష్ణ,అనూష, మానస, సంగీత, సిద్ధిక తదితరులు ఉన్నారు.

## గణనాథుడి నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిఆర్ఆర్



**దోమ సెప్టెంబర్ 06 ( ప్రజా జ్యోతి )** : మండల పరిధిలోని స్వగ్రామం శివారెడ్డిపల్లి గ్రామంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామస్తులు, యువకులు, చిన్నారులతో కలిసి పండరి భజన కార్యక్రమంలో పాల్గొని వారిని ఉత్సాహ పరిచారు.ఈ కార్యక్రమం లో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విగ్నేశ్వరుని లడ్డును 56వేలకు కైవసం చేసుకున్న జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి

**బషీరాబాద్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో స్టేషన్ వెనకాల కమిటీ హాల్ దగ్గర నిర్వహించిన వినాయక చవితి సందర్భంగా విగ్నేశ్వరుని ప్రతిష్టించి ఘనంగా పూజలు నిర్వహించారు. వేదమంత్రోత్సవంతో పూజలు ఘనంగా నిర్వహించబడ్డ వినాయకుని లడ్డు వేలంపాట నువ్వా నేనా అన్నట్టు పాల్గొనడం జరిగింది ఈ లడ్డు వేలంపాటలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా సమైక్య అధ్యక్షురాలు బషీరాబాద్ గ్రామానికి చెందిన జానకి 56వేలకు లడ్డు కైవాసం చేసుకోవడం జరిగింది. చిన్న లడ్డు శంకర్ చికెన్ సెంటర్ 31 వేలకు లడ్డును కైవాసం చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంలో విగ్నేశ్వరుని లడ్డు కైవం కైవసం చేసుకున్న వారికి పూజార్లచే పూజ చేయించి కమిటీ నిర్వాహకులు శాలువా పూలమాలతో సన్మానంచేసి లడ్డును అందజేశారు. వీరికి కుటుంబానికి అన్ని విధాలుగా ఆ భగవంతుడు తోడుగా ఉండి సుఖసంతోషులతో ఆయురారోగ్యాలతో ధన ధాన్యాలతో ఉండాలని వినాయకుని ప్రార్థిస్తున్నామని వారికి లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కాలనీవాసులు, పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రేమ విఫలం.....మనోవేదనతో ఆత్మహత్య చేసుకున్న యువకుడు

**మోమిన్ పెట్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి )** మోమిన్ పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం కేసారం గ్రామానికి చెందిన డప్పు యేసయ్య కుమారుడు డప్పు నరేందర్ (21) వికారాబాద్ పట్టణంలో ఓ డయాగ్నస్టిక్స్ సెంటర్లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. మూడు సంవత్సరాల క్రితం తాండూరులో ప్రభుత్వ ఆసుపత్రిలో వృత్తి విద్యా కోర్సులో తాండూరు ప్రాంతానికి చెందిన ఓ అమ్మాయితో స్నేహం ఏర్పడి ప్రేమగా మారింది ఆ తర్వాత ఇద్దరు పరస్పరం ప్రేమించుకున్నారు.కొన్ని రోజులు కలిసి ఉన్నారు. ఆ తర్వాత కొన్ని రోజులు



గడిచాక పెళ్లి చేసుకుందాం అని ఆ అమ్మాయి యువకుడిని నమ్మించింది. అప్పటినుండి ఆమె కొద్దికొద్దిగా దూరం పెట్టడం ప్రారంబించింది దీంతో మనస్తాపానికి గురైన యువకుడు నరేందర్ గురువారం రాత్రి తిని పడుకున్నాడు. ఆ యువకుడి తండ్రి యేసయ్య శుక్రవారం ఉదయం లేచి చూసేసరికి ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు.దాంతో యేసయ్య స్థానికుల సహాయంతో పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మోమిన్ పేట్ ఎస్సై అరవింద్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఆయన తెలిపారు

## అంగరంగ వైభవంగా గణనాథుల నిమజ్జన కార్యక్రమం





**యాలాల్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** యాలాల్ మండల పరిధిలోని సంఘం కుర్దు గ్రామంలో అంగరంగ వైభవంగా గణనాథుల నిమర్జనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది గ్రామంలోని ఉన్న వినాయకులకు 11 రోజులపాటు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని చిన్నపిల్లల నుండి ప్రతి ఒక్కరూ ఆటపాటలతో గణనాధులను నిమర్జనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా లడ్ల వేలం పాటు కలిసంపండ్లు పూజ కార్యక్రమానికి సంబంధించిన సామాగ్రిని వేలంపాట నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు యువకులు మహిళలు సైతం ఇక వస్త్రధారణ ధరించి నాట్యాలను నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కె హనుమంతు ముదిరాజ్ పాల్గొని అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ నాయకుడు లాలూ ముదిరాజ్ పాల్గొనిప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలను జరిగే విధంగా పర్యవేక్షించడం జరిగింది సంఘం గ్రామ మహిళలు యువకులు పాల్గొన్నారు



# మనిషిని గుణవంతున్ని ధనవంతున్ని శ్రీమంతున్ని చేసేదే విద్యా

- అందరికి మార్గదర్శ కులే గురువులు.
- విజ్ఞానాన్ని అందించేది విద్యా ఆనందన్ని కల్గించేది కళ.
- ఉపద్యాయుని పనిష్మెంట్ రేపటి భవిష్యత్ బేస్మెంట్.
- విద్యను పెంచుదాం విద్యను పంచుదాం.
- దేశ భవిష్యత్ తరగతి గదిలోనే ఉంటుంది.
- తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు మంచి జీవితాన్ని అందిస్తారు.
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్,








**ధారూర్ సెప్టెంబర్ 06( ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని నాగసముందర్ మండల ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం రమేష్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాండురంగారెడ్డి,ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అశోక్,ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ...సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుండి దేశ అత్యున్నత స్థానమైన రాష్ట్రపతి పదవిని చేపట్టడం జరిగిందని మాతృదేవోభవ,పితృదేవోభవ, ఆచార్యదేవోభవ తల్లిదండ్రుల తరువాత స్థానం గురువులదేనని అందరికీ మార్గదర్శకం గురువులేనని అన్నాం ు.మనిషిని గుణవంతున్ని,ధనవంతున్ని శ్రీమంతున్ని చేసేదే విద్యా అని అందరికి మార్గదర్శ కులే గురువులు.విజ్ఞనాన్ని అందించేది విద్యా ఆనందన్ని కల్గించేది కళ.ఉపద్యాయుని పనిష్మెంట్ రేపటి భవిష్యత్ బేస్మెంట్.విద్యను పెంచుదాం విద్యను పంచుదాం.దేశ భవిష్యత్ తరగతి గదిలోనే ఉంటుంది. తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు మంచి జీవితాన్ని అందిస్తారని అన్నారు. పెదాలకు పదాలు నేర్పిన పంతులు తలంపులతో పదాలు పువ్వులతో కట్టిన ఈ అక్షరమాల గురు ులందరికి అంకితమని జీవిత ప్రయాణంలో వచ్చే మలుపుల చీకటి కౌగిలి వలలో చిక్కకుండా అక్షర మెరుపుల మేలుకొలుపుతో వేలకువలు నేర్పించే అద్భుతదీపం ఆచార్యుడు అలాంటి ఉపాధ్యాయులు బతుకు చీకటి ద్వారాలను అక్షర మందారాల ఆలోచన ధారతో పరిష్కారదారులకు జ్ఞాన ద్వారాలు తెరిచి ద్వారా పాలకుడు ఉపాధ్యాయుడు అంతటి మహొూన్నతులను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నమస్కారం స్వాగత తోరణాలతో కొలుచుకోవడం పలకరించడం తలచుకోవడం ఎంతో ఉత్తమం వేదాలు,నివేదాలు, నినాదాలు నాదంగా బోధించి వేదనాలకు కారణమేమైనా అని చెప్పి వినోదాలకు హద్దు గీసి ఎల్లాలుగా చేసి ఎల్లవేళల వందలు వేలకొద్దీ సుద్దులు ముద్దుగా చెప్పి బుద్దిగా ఉండుమని చెప్పిన ప్రబోధక ుడు గురువులని అక్షర పక్షులతో క్రమశిక్షణ నేర్పించి కొత్త కోణాలతో ప్రణాళికల రచించి ప్రతి క్షణానికి నాణ్యతను జోడించి పరిష్కార కిరణాలను అన్వేషించి నిరీక్షణతో మనో విశ్లేషణ చేసిన గురువులందరికీ వందనం అని అన్నారు.ఎక్కడ మనుషులు సగర్వంగా సగౌరవంగా తలెత్తుకొని తిరుగుతారో ఎక్కడ వారి మనసులు నిబ్బరంగా, నిర్భయంగా ఉంటాయో ఎక్కడ జ్ఞాన విజ్ఞానపు కాంతులు తామర తుంపర్లుగా వెల్లి విరుస్తాయో ఎక్కడ అవిరామైన అన్వేషణ పరిపూర్ణత వైపు చేతులు చేస్తుందో అక్కడ గురువు ఉన్నాడని తెలుసుకోవాలి అని రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారని అలాంటి వారే నేటి ఉత్తమ గురువులు అని అన్నారు.శీలాల్ని శిల్పాలుగా మార్చి మనిషిని భగవంతుని భాగ్యవంతున్ని శ్రీమంతుని చేసేదే విద్య అలాంటి విద్యనందిస్తున్న గురువులందరికీ నమస్సుమా ంజలి అని అన్నారు సింహంలా సింహాసనం పై కూర్చున్న రాజైన,మంది మార్బలంతో మందహాసం చేసే మంత్రి అయినా కుచేలుడైన, కుబేరుడైన, వినమ్ర,శిరసాబి వందనం చేసే విశిష్ట దైవం గురువు,అక్షరాలు దిద్దించినోళ్లంతా గురువుల అయిపోరు, మార్కులు ర్యాంకులు రప్పించినోళ్లంతా గురువులైపోరు, అణువణువునా స్ఫూర్తి నింపేవాళ్లు నైతిక విలువల విత్తుల్ని వెదజల్లే వాళ్లు,జీవిత సత్యాన్ని ఆవిష్కరించే వాళ్ళు వెతుకు విలువ బ్రతుకు విలువ చెప్పేవాళ్లు ఇప్పటికీ గురువులే, జీవ సంద్రంలో చుక్కనిలా ఎల్ల లేరుగని ఎడారుల్లో దిక్కులేని వారికి దిక్కై నిలిచే దిక్సూచిలా మండు టెండల్లో తడారిన గొంతుకు దప్పిక తీర్చే మడుగుల సమస్యల వానలో తడిసినప్పుడు నేనున్నానని నిలిచే ఆప్యాయతల గొడుగుల నడత,నడక,నీతి, నిజాయితీ,నిబద్ధత, నేర్పే స్ఫూర్తి ప్రదాత...విజ్ఞాన విధాత గురువు కాక మరెవ్వరు,అక్షరజ్ఞానం, ఇంగిత జ్ఞానం, లోకజ్ఞానం, అందించి నలుపు తెలుపులతో జీవితాన్ని రంగుల మాయం చేసే గురువులందరికీ ధన్యవాదాలు అని అన్నారు.గురువు అంటే గుండెల్లో ధైర్యాన్ని నింపి,రుణం తీర్చుకొని బంధమై,ఉన్నత స్థితికి చేర్చే దైవమే గురువు, తల్లి లేకపోతే జీవం లేదు జననం లేదు,తండ్రి లేకపోతే జీవితం లేదు,గురువు లేకపోతే జీవితానికి వెలుగు లేదని అన్నారు.అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఏం,సరిత,ను ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామపం చాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్,అమ్మ ఆదర్శ కమిటీ అధ్యక్షురాలు యాద మ్మ,ఉపా ధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయ బృందం యాదమ్మ,అరుణ,సరిత, అరుణ,రాజేష్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు కొల్లి వెంకట్, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి,అఖిల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు,

# కూలిన ఇల్లు- తప్పిన ప్రమాదం





**బషీరాబాద్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన మలిగేరి వెంకటమ్మకు చెందిన ఇల్లు వర్షాలు బాగా కురవడంతో దూలం నాని విరిగి కూలిపోయింది, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం మధ్యాహ్నం ఇల్లు వాసాలు మాలే బండలు ఒకేసారిగా నేలమట్టమయింది, ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రభుత్వం సహాయం అందించి ఆదుకోవాలని బాధితురాలు మలిగేరి వెంకటమ్మ కోరుతున్నారు.

# ఉత్తమ వ్యాపారవేతగా బుయ్యాని సరళ రెడ్డికి అవార్డు




**యాలాల్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** యలాల్/ తాండూర్ తాండూరు నియోజకవర్గానికి చెందిన సామాజిక సేవకురాలు కాంగ్రెస్ నాయకురాలు ప్రముఖ వ్యాపారవేత బుయ్యాని సరాల రెడ్డికి అరుదైన గౌరవం లభించింది తాండూరులోని ఆర్బిఎల్ ఫ్యాక్టరీ ఎమ్ డి రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్తమ వ్యాపారవేత్తగా అవార్డును అందుకోవడం విశేషం శుక్రవారం రాత్రి హైదరాబాద్లోని ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో ప్రైవేటు మీడియా సంస్థ ఆధ్వర్యంలో బిజినెస్ ఎక్సెల్ అవార్డు 2025 కార్యక్రమం నిర్వహించారు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమానికి కేంద్ర పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ డాక్టర్ జాటోత్ రామచందర్ నాయక్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ లు హాజరయ్యారు తెలుగు రాష్ట్రంలోని వివిధ వ్యాపార రంగంలో రాణిస్తున్న వారికి ఉత్తమ అవార్డులను అందజేశారు ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో సుస్థి వ్యాపారవేత్తగా గుర్తింపు పొందన ఆర్బిఎల్ ఫ్యాక్టరీ నుండి భుయ్యాని సరళ రెడ్డికి బెస్ట్ అవార్డు దక్కింది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేతులు మీదుగా బుయాని సరాల రెడ్డి ఈ అవార్డును అందుకున్నారు తెలుగు రాష్ట్రాల స్థాయిలో సుస్థిర వ్యాపారంతో ఉత్తమ అవార్డులు అందుకున్న బుయాని సరళ రెడ్డిని పలువురు ప్రశ్నిస్తున్నారు ఉత్తమ అవార్డు అందుకున్న సరళ రెడ్డి శుభాకాంక్షలు అభినందనలు వేలు వాళ్ళ తెలిపారు

# ఓటర్ల ముసాయిదా జాబితా నోటీసు బోర్డుపై ప్రదర్శన :



**కొడంగల్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి న్యూస్ :**స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా జడ్పీటిసి, ఎంపీటీసీ ఓటర్ల ముసాయిదా జాబితా శనివారం కోడంగల్ లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ కార్యాలయ సిబ్బంది తో కలిసి విడుదల చేసి నోటీసు బోర్డులో ప్రదర్శించారు, మండలం లోని ఆయా గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు ప్రచురించి నోటీసు బోర్డుపై ఉంచారు, జడ్పీటిసి, ఎంపీటీసీ11 స్థానాల ఓటరు జాబితా, 53 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఉషశ్రీ తెలిపారు, ఈనెల 8వ తేదీన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ప్రచురిం చిన ఓటరు జాబితా, పోలింగ్ స్టేషనులకు సంబంధించిన అభ్యంతరాలుంటే ఈనెల 8వ తేదీ వరకు లిఖిత పూర్వకంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# బెస్ట్ స్టాప్ అవార్డ్ లక్ష్మిని అభినందించిన ఎమ్మెల్యే



**బషీరాబాద్ సెప్టెంబర్ 6 ప్రజా జ్యోతి** తాండూర్ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ స్టాప్ నర్సిగా పనిచేస్తున్న బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన కొనిగేరి లక్ష్మి బెస్ట్ స్టాప్ అవార్డ్ (పేషెంట్ కేర్) తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం రోజు వినాయక కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో ఈఅవార్డు లక్ష్మి అందుకోవడం జరిగింది. ఈ సందర్భంలో కంగ్రాట్యులేషన్ హాస్పిటల్కు వచ్చి పేషెంట్లకు మరిన్ని సేవలు అందించాలని ఎమ్మెల్యే అభినందించడం జరిగింది,బెస్ట్ స్టాప్ అవడం అందుకున్నందుకు వినాయక హాస్పిటల్ ఎండి విట్టల్ నాయక్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో లక్ష్మి మాట్లాడుతూ ప్రైవేట్ హాస్పిటల్ లో బెస్ట్ స్టాప్ అవార్డ్ అందుకోవడం చాలా సంతోషంగా ఉంది ఉందని అన్నారు. వినాయక హాస్పిటల్ లో వివిధ రకాల విభాగంలో పనిచేస్తున్న అలవేలు, మరియా, యశ్వంత్, నీల ,వీరు కూడా ఎమ్మెల్యే చేతుల మీదుగా అవార్డున అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వినాయక హాస్పిటల్ ఎండి విట్టల్ నాయక్, డాక్టర్స్, నర్స్, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.